01 page 21_01 page 21.qxd 20-03-2026 PM 11:35 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
21 మార్చి 2026 శనివారం పేజీలు 4

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం.. : మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్ మార్చి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. ఉగాది కానుకగా 10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మౌర్య ఇన్‌లోని తన కార్యాలయంలో పార్టీ క్యాడర్‌తో కలిసి మంత్రి టీజీ భరత్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ, విడతల వారీగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి లోకేష్‌తో కలిసి రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో పూర్ణాహుతితో.. ముగిసిన ఉగాది మహోత్సవాలు..!

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి20,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ఈనెల 16 నుండి 20వతేది వరకు ఐదు రోజులపాటు జరిగిన ఉగాది మహోత్స వాలు శుక్రవారంనాటితో పూర్ణహుతి -అవబృధం-త్రిశూల స్నానంతో ముగిసాయి. చివరగా శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి.యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడింది. తరువాత యాగపూర్ణాహుతి, వసంతోత్స వం, అవబృధం కార్యక్రమాలు జరిపించబడ్డాయి.



**పూర్ణాహుతి:** పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు,మొదలైన వాటిని ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగకార్యక్రమాన్ని ముగించారు.

**వసంతోత్స వం:** పూర్ణాహుతి తరువాత వసంతోత్స వం జరిపించబడింది.ఈ కార్యక్రమం లో స్థానాచార్యులు (అధా ్యపక) వసంతాన్ని (పసుపు, సున్నం, సుంగదద్రవ్యాలు, కలిపిన మంత్రపూరిత జలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు.



**అవబృధం - త్రిశూలస్నానం:** చండీశ్వరస్వామివారికి మల్లికాగుండం వద్ద అవబృధం ఆతరువాత త్రిశూలస్నానం కార్యక్రమాలు నిర్వహించారు. తరు వాత చండీశ్వరునికి అవబృధం జరిపించబడింది. త్రిశూలస్నానం మల్లికాగుండంలో త్రిశూలస్నానం కార్యక్రమం జరిపించబడింది.అదే విధంగా మల్లికాగుండ జలాన్ని తలపై ప్రోక్షించుకోవడం వలన పాపాలన్ని నశించి శ్రేయస్సు కలుగు తుందని చెబుతారు.ఈ కార్యక్రమంలో కార్యనిర ్వహణాదికారి యం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు, వేదపండింతులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# దీక్షలకు ప్రతి ఫలం.. రంజాన్..!



- పొరుగు వారికి మేలు చేయడమే లక్ష్యం..
- దర్శనమిచ్చిన చంద్రవంక.. దీక్షలకు సెలవిక..
- నేడు రంజాన్ సందడి..

• వివరాలు 2లో

**"మానవులు దైనందిన జీవితంలో తమకు సరిపడ్డ ధనం, ఐశ్వర్యంను పొందినప్పుడు వారు సంపాదించిన ధనంనకు సరైన విలువలను ఆపాదించుటకొరకు ఒక క్రమపద్ధతిలో తమ సంపాదనను పేదలకు పంచిపెట్టి, దేవుడు సమస్త జీవరాసుల కోసం సంవత్సరంలోని ll నెలలు కేటాయించి ఒక్క రంజాన్ మాసాన్ని మాత్రం తన కోసం పెట్టుకున్నట్లు మహమ్మద్ ప్రవక్త తన సందేశంలో సెలవిచ్చాడని ముస్లీం హాజీలు, మత గురువులైన ఇమామ్‌లు తెలియజేస్తున్నారు. అందుకే దీక్షలకు ప్రతి ఫలంగా, నియమ నిష్టలకు ప్రతీకగా రంజాన్ నిలిచిందని చెప్పవచ్చు. నెల రోజుల అనంతరం ఆకాశంలో చంద్రవంక దర్శనమివ్వడంతో దీక్షలను విరమిస్తూ ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకుంటారు".**

**కోసిగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** ఇస్లాం అంటే శాంతి, ధర్మం, ఈ రెండింటిని అనుసరించి అల్లాహ్‌పై విశ్వాసం ఉంచి తన విధేయతను ప్రకటించిన వ్యక్తినే ముస్లీంగా పిలుస్తారు..ఇస్లాం మూల సిద్ధాంతాలు 'కలిమా, నమాజ్, రోజా, జకాత్, హజ్' అనే ఐదు అంశాలను ప్రతి ముస్లీం తప్పక పాటించాలని పవిత్ర ఖురాన్ గ్రంథం చెబుతోంది..రంజాన్ నెల శిక్షణా కాలం వంటిది.. ఈ మాసంలో గడిపిన జీవన విధానాన్ని మిగిలిన 11 నెలల పాటు ఆచరించాలని పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ పేర్కొన్నారు..నెల రోజుల కఠిన ఉపవాస దీక్షకు ప్రతి ఫలం అల్లాహ్ రంజాన్ పండుగ రోజున ఇస్తారని పవిత్ర 'హదీసు'ల్లో ఉంది..నెల మొత్తం ఉపవాస దీక్షలుండి 'షవ్వాల్' నెల మొదటి రోజు చేసుకునే పండుగే రంజాన్ ..ఈ నెలలో కాకుండా షవ్వాల్ నెలలో మొదటి రోజున ఈ పండగను జరుపుకోవడం గమనార్హం..

శుభప్రదమైన పవిత్ర రంజాన్ మాసం విశ్వాసపాత్రులైన మానవులకు దేవుడు(అల్లా) తన కరుణ కటాక్ష వీక్షణలతో ఓదార్చుతాడని ముస్లీంల నమ్మకం. ఆత్మ ప్రక్షాళణ, ఆధ్యాత్మికతను పునరాంకితం చేస్తు వ్యక్తి జీవన విధానంలో చైతన్యాన్ని ప్రేరేపించి క్రమశిక్షణతో దైవానికి అంకితమయ్యే పవిత్రమైన రంజాన్ పండుగ సాటి వారికి సహాయపడాలని నేర్పిస్తుంది. ఉపవాస దీక్ష చివరిరోజు రాత్రి చాలా పరమపవిత్రమైన రాత్రి. ఈ రాత్రి చేసే ప్రార్థనలు దాని ప్రతిఫలం వెయ్యి రాత్రుల్లో చేసేదానికంటే శ్రేష్టమైన రాత్రిగా లైలాతున్‌ఖదార్‌ను ఆచరిస్తారు. ఈ రాత్రే దివ్య గ్రంధమైన ఖురాన్‌ను మానవులలోని అతి గొప్పవాడైన చిట్టచివరి ముస్లీం ప్రవక్త మహమ్మద్ కొద్దికొద్దిగా...

# ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**: మంత్రి టీజీ భరత్**




**కర్నూలు హాస్పిటల్ మార్చి 20 ప్రభాతవార్త** కర్నూలు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం నాయకులు, కార్యకర్తల బాధ్యత అని అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ముందు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి వార్డులో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పరిశ్రమలను తీసుకొస్తున్నామని చెప్పారు. ట్రేడ్ లైసెన్స్ విషయంలో వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని, ఓల్డ్ సిటీ ప్రజలకు ముఖ్యమైన గడియారం ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు సిద్ధం కావాలని మంత్రి సూచించారు. పార్టీ సూచనల మేరకు పనిచేయాలని, "మై టీడీపీ" మరియు "పురమిత్ర" యాప్‌లను ఉపయోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు.. బైకు అదుపుతప్పి.. ఒకరు మృతి

**: మరొకరికి తీవ్ర గాయాలు**



**దేవనకొండ, మార్చి20, ప్రబాతవార్త:** ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి ఒకరు మృతి మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని కప్పట్రాళ్ల బస్టాండ్ సమీపంలోని డీజిల్ మిట్ట దగ్గర చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా ఉన్నాయి గోనెగండ్ల మండలం పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన విష్ణు 25 సంవత్స రాలు అనే యువకుడు కప్పట్రాళ్ల గ్రామంలో దేవర కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన అంజి ఇద్దరు కలిసి బైక్ పై పిల్లి గుండ్ల గ్రామానికి వెళ్లి తిరిగి కప్పట్రాలకు వస్తుండగా బైకు అదుపుతప్పడంతో విష్ణు మృతిచెందగా, అంజి తీవ్ర గాయాల పాలయ్యాడు తీవ్రంగా గాయపడిన అంజిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఉత్కంఠ భరితం.. పిడకల సమరం..!

- కైరుప్పలలో సమరమే సమరం
- ఎట్టకేలకు దేవదేవుడే గెలుపు
- 36 మందికి గాయాలు
- పుగ్గుల బూడిద గాయాలకు మందు







**ఆస్పరి,మార్చి 20,ప్రబాతవార్త:** ప్రేమ వ్యవహారంలో శ్రీవీరభద్రస్వామి, కాళికాదేవిల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో నిర్వహించే సాంప్రదాయ నుగ్గులాట శుక్రవారం అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. కైరుప్పల గ్రామంలో ఈ నుగ్గులాట సమరమే సమరంగా మారింది. రెండు వర్గాలుగా విడిపోయి గ్రామస్తులు ఒకరిపై ఒకరు విసురుకునే పిడకలు దట్టంగా కమ్మేసి దుమ్మురేపాయి. ఈ ప్రేమ సమరంలో దాదాపుగా 36 మందికి పైగా స్వల్పగాయాలు అయ్యాయి. ఎప్పటిలాగే దేవుళ్లకు సరి చెప్పడంతో ఈ తంతు ముగిసింది. స్వామివార్ల అమ్మవార్ల ఈ పిడకల సమరం అశేష జనవాహిని మధ్య ప్రశాంతంగా జరిగింది. ఉదయం పుప్పాల దొడ్డి, చెన్నంపల్లి, కైరుప్పల, గ్రామ ఉత్స వ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పల్లకిలో దేవతా విగ్రహాలను గ్రామస్తులు తీసుకువచ్చారు. వీరభద్రస్వామి తరుపున కొందరు మరియు కాళికాదేవి వైపు మరి కొందరు గ్రామస్తులు రెండు వర్గాలుగా విడిపోయి గ్రామ ప్రధాన రహదారిలో నుగ్గులాటకు సిద్ధం అయ్యారు. మేళతాలాలు తప్పెట్లు మంది మార్బలంతో వేటకొడవళ్ళతో కారుమంచి గ్రామం నుండి రెడ్డి వంశీకుల స్థానంలో గుర్రంపై నర్సింహారెడ్డి ఊరేగింపుగా కైరుప్పల గ్రామానికి 5.30 గంటల ప్రాంతంలో వచ్చి వీరభద్రస్వామి, కాళీకాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి వెళ్ళారు. అనంతరం పిడకల సమరం ఎప్పుడెప్పుడా అని గ్రామస్తులు ఎదురు చూశారు. ఈ ఉత్స వం కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పడికలను గ్రామస్తులు ఒకరిపై ఒకరు విసురుకున్నారు. పిడకల భారి నుండి తమను తాము రక్షించుకుంటు ఎదురుదాడి చేస్తు ఈళలు కేకలతో ఆలయప్రాంగణం మారు మ్రోగింది. ఎట్టకేలకు దేవాది దేవుడైన శ్రీవీరభద్రస్వామి..

• వివరాలు 2లో

# నగరాభివృద్ధికి.. ప్రత్యేక దృష్టి

**- నగరపాలక ప్రత్యేకాధికారిణి, జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి**

**కర్నూలు మున్సిపల్, మార్చి 20, ప్రభాతవార్తః** కర్నూలు నగరాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లెందుకు ప్రత్యేక దృష్టిసారిస్తానని జిల్లా కలెక్టర్ ఏ సిరి తెలిపారు. శుక్రవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆమె తన చాంబర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ పి విశ్వనాథ్ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిపాలనలో సమర్థవంతమైన పర్యవేక్షన కోసం తన కార్యాలయంలో కర్నూలు నగరపాలక సంస్థ పూర్తి మ్యాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పన్ను వసూళ్ళ పురోగతిని వేగవంతం చేయాలని అదేశించారు. ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాల అమలు స్థితిపై ఆరాతీశారు. అభివృద్ధి పనులను నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తిచేయాలని వేసవిలో తాగునీటి సరఫరాపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ ఎస్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# బనగానపల్లె మండలంలో.. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**: ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పాఠశాల భవనాలు ప్రారంభించిన మంత్రి బీ సి**



**బనగానపల్లె, మార్చి 20 ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని మిట్టపల్లె గ్రామంలో రూ. 26 లక్షల వ్యయంతో నిర్మించిన 40 కెఎల్ ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ ఓ (హెచ్ ఎస్ ఆర్ ) ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చి, పరిశుద్ధ తాగునీటిని అందించడమే లక్ష్యంగా ఈ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే కాపులపల్లె గ్రామంలో కూడా రూ. 26 లక్షల వ్యయంతో నిర్మించిన 40 కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మిట్టపల్లె గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో రూ. 13.5 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులు మరియు నూతనంగా నిర్మించిన తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. విద్యార్థులు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యనభ్యసించేలా పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. ఉగాది కానుకగా యువత, నిరుద్యోగుల కోసం దాదాపు 10 వేల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దామని, రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ గుప్త, పంచాయతీ రాజ్ డీఈ నాగ శ్రీనివాసులు, తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటరమణ, ఎస్సై కల్పన, ఎంఈఓ2 శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ గజ్జప్ప, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి, విజయ నాగేశ్వర రెడ్డి, మహానంది రెడ్డి, మహేశ్వర రెడ్డి, పరమేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వివాహేతర మాయలో పడి.. భర్తను హత్య చేసిన భార్య..!

: హత్యచేసి కల్చి బూడిద
: ముందుగా కనిపించలేదని పోలీసుకు ఫిర్యాదు
: విచారణలో తప్పు ఒప్పుకున్న భార్య
: తండ్రి కాలిబూడిద తల్లి జైలుకు అనాదలైన పిల్లలు



2లో



**నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్తప్రతినిధి :** పరాయి మగాడిపై మోజులో పడి ఏకంగా తాళి కట్టిన భర్తలను కడతేర్చుతున్నారు. నిన్న నూనెపల్లెలో నేడు గడిగరేవులలో.. నూనెపల్లెలో బండరాళ్లతో కొట్టి హత్య చేస్తే.. గడిగరేవులలో శవన్నే కనిపించకుండా ఏకంగ కాల్చి బూడిద చేసిన సంఘటన.. హృదయాలను కలచివేసింది. వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామంలో ఆవులశ్రీనివాసులు బార్య వరలక్ష్మి నివాసముంటున్నారు. అయితే ఈ నెల 10వ తేదిన తన కుమారుడు కనిపించలేదని మృతుని తల్లి పోలీసులకు పిర్యాదు చేసింది.

# ఉత్సాహభరితంగా సాగిన అంతర్రాష్ట్ర గిరక బండి పోటీలు

**: పోటీలను ప్రారంభించిన టీడీపీ నాయకులు : 17 జతల ఎద్దులతో పోటీ**



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:** ఉగాది పండుగ ఉత్సవాల్లో భాగంగా శ్రీ నరసప్ప స్వామి ఆశీస్సులతో మండల పరిధిలోని కడివెళ్ల గ్రామములో నిర్వహించిన అంతర్రాష్ట్ర గిరక బండి పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. నిర్వ హించిన పోటీలను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, గ్రామ సర్పంచ్ రంగస్వామి,గ్రామ టీడీపీ అధ్యక్షులు గుంటెప్ప ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుండి 17 జతల ఎద్దులు పాల్గొని ఉత్సాహంగా పోటీ పడగా, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వచ్చి సందడి చేశారు.పోటీదారుల బండ్ల వేగం, తమ నైపుణ్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఎద్దుల పరుగులతో కడివెళ్ల గ్రామం మొత్తం ఉత్సాహంతో మార్మోగింది. పోటీలు ఉత్కంఠభరితంగా సాగడం తో ప్రేక్షకులు కేరింతలతో హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు ఆకర్షణీయ నగదు బహుమతులు అందజేశారు. ముఖ్యంగా మొదటి బహుమతి దాత గద్దల ఉరుకుందు రూ.25,016(ప్రకటించడం పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్వా హకులు విజేతలను అభినందించి, సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని తెలిపారు. రాయచూరు జిల్లా నిర్మాన్వి గ్రామానికి చెందిన హనుమయ్య నాయక్ చెందిన ఎద్దులు 3441 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానాన్ని సొంతం చేసుకున్నాయి.ఈయనకు ప్రథమ బహుమతి దాత గద్దల ఉరుకుందు చేతుల మీదుగా రూ 25000/ నగదును అందజేశారు.గుడికల్ గ్రామానికి చెందిన చాకలి నల్లయ్య ఎద్దులు 3353 అడుగుల దూరాన్ని లాగి రెండవ స్థానములో నిలిచాయి.రెండవ బహుమతి దాత పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు చేతులమీదుగా రూ 20000 లను అందజేశారు.దేవనకొండ గ్రామానికి చెందిన హరినాథ్ రెడ్డి ఎద్దులు 3218 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానంలో నిలిచాయి. వీరికి దాత సబ్ ఇన్స్పెక్టర్ నవి చేతుల మీదుగా రూ 15000 అందజేశారు.గుడికల్ గ్రామానికి చెందిన రామయ్య ఎద్దులు 3194 అడుగుల దూరాన్ని లాగి నాలుగవ స్థానంలో నిలిచాయి. వీరికి దాత పోలీస్ కానిస్టేబుల్ ఆయిన పేట కేశవ చేతులమీదుగా రూ 10000 బహుమతిని అందజేశారు. అలాగే పులికొండ గ్రామానికి చెందిన మాధవరాజు ఎద్దులు 3175 అడుగుల దూరాన్ని లాగి ఐదవ స్థానములో నిలిచాయి.ఐదవ బహుమతి దాత హోటల్ ఈడిగ నరసప్ప చేతులమీదుగా రూ 5000 అందజేశారు.మొత్తంగా కడివెళ్లలో జరిగిన ఈ గిరక బండి పోటీలు ఉగాది పండుగను ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమములో ఎంపీటీసీ హనుమంతు, కార్య నిర్వాహకుడు నాయుడు, గొల్ల హనుమంతు,వీర నాయుడు, నరసన్న తదితర టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఉపాధి చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- నిరుద్యోగుల కల సాకారం చేసేందుకు చర్యలు - విజనరీ గల నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు - ఆలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు**



**దేవనకొండ, మార్చి 20, ప్రభాతవార్త;** నిరుద్యోగులకు ఉపాధి చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నిరుద్యోగుల కల సాకారం చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటు న్నారని, విజనరీగల నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అని ఆలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు పేర్కొన్నారు. శుక్ర వారం మండలకేంద్రమైన దేవనకొండలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రప్రభుత్వం ఉగాది పండగ రోజున తీసుకున్న కీలక నిర్ణయం ఎంతో ప్రశంసించారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా చారిత్రాత్మక జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిందన్నారు. ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్, విద్యాశాఖ వంటి కీలక విభాగాల్లో నియామక ప్రక్రియకు శ్రీకారం చుట్టడం ద్వారా యువత భవిష్యత్‌కు భరోసా కల్పించిందన్నారు.గత ప్రభుత్వ విధానాలకు భిన్నంగా,అధికారంలోకి వచ్చినతక్కువ కాలంలోనే సుమారు 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం గమనార్హమని పేర్కొన్నారు. మాట ఇచ్చాం.. అమలు చేశాం అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయంపై నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తుండగా, భవిష్యత్‌లో కూడా యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నారా లోకేష్ మరిన్ని చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి బీసీ



**అవుకు రూరల్, మార్చి 20, ప్రభాతవార్త:** అవుకు మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకంబగిరిస్వామి దేవస్థాన ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. మం త్రి ఆలయానికి చేరుకున్న సందర్భంగా అర్చకలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గత ఏడాది స్వామివారి బ్రహ్మోత్స వాలకు హాజరైన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సొంత ఖర్చులతో శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు నాణ్యమైన శుద్ధజలాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని టీడీపీ సీనియర్ నాయకులు గూడాల మురళీమోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు.

# ప్రశాంతవాతవరణంలో రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలి



**రుద్రవరం, మార్చి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రం మరియు మండల పరిధిలోని అయా గ్రామాల్లోని ముస్లీంలందరు రంజాన్ వేడుకలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకోవాలని శుక్రవారం ఎస్ఐ జయప్ప తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా ముస్లీం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపు తున్నామన్నారు. మండల కేంద్రం రుద్రవరంతో పాటు మండలంలోని అయా గ్రామాల్లోని ముస్లీంలు పవిత్రమైన ఈ రంజాన్ మాసంలో 30 రోజులపాటు ఒక్కపొద్దులు నిర్వహించుకొని శనివారం వారి వారి గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రార్ధనలు చేసుకునే సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టించకుండా ప్రశాంతంగా ప్రార్ధనలు నిర్వహించుకోవాలని ఆయ కోరారు. వారి ప్రార్థన మందిరాల వద్ద ఏవరైనా అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# ప్రతి గురువారం ఎముకలు, కీళ్ల ఉచిత ఓపిడి సేవలు

**- డాక్టర్ మహమ్మద్ రఫీ**





**నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డా.మహమ్మద్ రఫీ రంజాన్ మాసం పురస్కరించుకొని నెల రోజుల పాటు రెండువేల మందికిపైగా రోగులకు ఉచిత ఓపీడి చికిత్సలు అందించినట్లు ఎముకలు, కీళ్ళ వైద్యనిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈసందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో శుక్రవారం జిఎస్ఆర్ ఆసుపత్రిలో జరిగిన అభినందన కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.పనిల్‌కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు డా.మధుసూదన్‌రెడ్డి, డా.విజయభాస్కర్‌రెడి , ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డా.మధుసూధన్‌రావులు డా.మహమ్మద్ రఫీ, డా.అరిఫా బాను దంపతులను శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డా.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నెలరోజుల పాటు రోగులకు ఉచిత ఎముకలు, కీళ్ళ ఓపిడి చికిత్సలు అందించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడ అందజేయడం జరిగిందన్నారు. ఇకపై ప్రతి గురువారం జిఎస్ఆర్ ఆసుపత్రిలో ఎముకల, కీళ్ళ ఓపిడి చికిత్సలు ఉచితంగా అందిరికి అందిస్తామని ప్రకటించారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ డా.మహమ్మద్ రఫీ నెలరోజుల పాటు ఉచిత ఓపిడి చికిత్సలు అందించడం ప్రశంసనీయమన్నారు. ఈకార్యక్రమంలో జిఎస్ఆర్ ఆసుపత్రి మానసిక వైద్యనిపుణులు డా.అరిఫా బాను, డా.పనిల్‌కుమార్, డా.మధుసూధన్‌రెడ్డి, డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.మధుసూదన్‌రావులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన



**బేతంచెర్ల, మార్చి 20, ప్రభాతవార్త:** పట్టణంలోని పారిశ్రామిక వేత్త కానాల రమణారెడ్డి గత నెల మృతిచెందడంతో మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం భారత్‌గ్యాస్ బుగ్గన రమణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్నారని తెలిసి ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక వైసీపీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై వారి పరిస్థితులను అడిగి తెలుసుకొని అన్నిరకాలుగా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్‌ను విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళిశ్వర్‌రెడ్డి, హరికృష్ణలతో మాజీ మంత్రి అవిస్కరించారు. అయా కార్యక్రమాల్లో ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగరపంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఇతర వైఎస్సా ్సర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# టెక్నికల్ అసిస్టెంట్స్ పై దాడి



**కర్నూలు, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి :** . కౌతాళం కోసిగి మండలాలకు ఏపీఓలను రాకుండా అడ్డుకుంటూ ఇన్చార్జి ఎ పి ఒ లు గా ఉంటూ సిబ్బందిపై రౌడీయిజం, గుండాగిరి, దౌర్జన్యం, చేస్తూ సిబ్బందిని అసభ్య పదజాలాలతో దూషిస్తూ ఇబ్బందికి గురి చేయడం జరుగుచున్నది. విధి నిర్వహణలో ఉన్నటువంటి టెక్నికల్ అసిస్టెంట్స్ పైన నిరంతరం, నానా దుర్భాషలాడుతూ, కులాల పేరుతో దుసిస్తూ, మానసికంగా, మనోవేదనకు గురి చేయుచున్నారు. ఇ సి మహమ్మద్ రఫీక్ మరియు జె ఇ కాలిక్ భాషా అను వీరిద్దరూ ఏ మండలంలో పనిచేసిన కూడా సిబ్బందిపై నిరంతరం దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేయుచున్నారు. గతంలో కూడా నందవరము, ఆదోని, హాలహర్వి, మరియు ఎమ్మిగనూరు మండలాలలో పనిచేయుచున్నటువంటి మహిళ సిబ్బందిపై అసభ్య పదజాలంలతో దుర్భాషలాడుతూ మానసికంగా మనోవేదనకు గురిచేసినప్పుడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడి ఉన్నది. ఆ తరువాత పోలీసుల సమక్షంలో రాజీ చేయటం జరిగినది. కానీ వీరి ప్రవర్తనలో ఎటువంటి మార్పు కనిపించడం లేదు. కావున దయచేసి తమరు వీరి నుండి, టెక్నికల్ అసిస్టెంట్ కు ఉద్యోగ భద్రత, మరియు రక్షణ కల్పించగలరని తమరికి సవినయంగా విన్నవించుకొనుచున్నాము. దీని విషయము పై న ప్రాజెక్ట్ డైరెక్టర్ మేడంకి ,మెమొరండం సమర్పించడం జరిగినది. ఈ సమావేశమునకు టెక్నికల్ అసిస్టెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ తిరుమలేశు మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధాకర్, భాస్కర్, ఆనంద్ జ్ఞానయ్య, మహేష్, సువర్ణ లత, రేణుక, నాగవేణి,సుధాకర్,నిర్మల, మొదలగు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# దీక్షలకు ప్రతి ఫలం.. రంజాన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆకాశంనుండి దేవుని వాక్కుగా "జిబ్రాయిల్ అలైహిస్సాలామ్" అనే దేవదూత ద్వారా వినిపించబడుతాయని మతగురువులు తెలియజేస్తున్నారు. ఇక రంజాన్ మాసం లోని ముప్పై రోజా(ఉపవాసదీక్ష)లను మూడు అంకము(అశ్రా)లుగా విభజించినట్లు పేర్కొంటున్నారు. ఇందులో మొదటి అశ్రా నందు 1నుండి 10రోజులు భగవంతుని యొక్క ఆధ్యాత్మికమైన కరుణా దయాళత (రహమ్మత్)గా, రెండో అశ్రా భక్తుల పాపవిముక్తి (మగ్‌ఫిరత్)గా, మూడో అశ్రా భక్తులను నరక బాధలనుండి రక్షించుటకు (జహన్నంసే బచ్‌నే)గా నిర్దేశించబడినది. ఈ రంజాన్ పర్వదినం రోజు ప్రతి ముస్లీం వారి వద్దనున్న సొమ్మును నూటికి రెండున్నర రూపాయలు ప్రకారం సమీకరించుకొని పేదలకు "జాకత్" రూపంలో పంచి పెట్టాలి. ఈ జకాత్‌ను పొందుటకు అల్లా కొందరిని మాత్రమే అర్హులుగా నిర్దేశించినట్లు ప్రవక్తలు తెలుపుతున్నారు. వారిలో మొదటి స్థానం 'ఫకీర్ల'కు ఇవ్వబడినది. రెండోస్థానం 'మిస్కిన్' లకు, ఇవ్వబడినట్లు, మూడో స్థానం 'ఎతీమ్'లకు, నాల్గవస్థానం 'ముసాఫిర్'లకు ఇవ్వబడినట్లు, ఐదవస్థానం 'మదరసా'లలో చదివే అనాధ పిల్లలకు ఇవ్వవలసి ఉన్నట్లు వారు సూచిస్తున్నారు. అంతేకాక ఈ పర్వదినాన "ఫిత్రా"(రుసుం)ను తమ వంతు బాధ్యతగా నిరుపేదలకు విధిగా చెల్లించాలి. అలాగే తల్లి గర్భంలో ఉన్న శిశువుకు కూడా తండ్రిగా ప్రతి ముస్లీం 'ఫిత్రా'ను చెల్లించివలసి యున్నది. రంజాన్ పండుగ రోజు ఉదయాన్నే ఈ ఫిత్రాను నిరుపేదలకు పంచి పెట్టిన తరువాతనే ఈద్గాలకు వెళ్లి ప్రార్దనలు చేయాల్సి ఉంటుంది. పండుగ జరుపుకోలేని నిరుపేదలు ఈ ఫిత్రా పైకంతో ఆ పూట కనీసం కడుపునిండాగా తినాలన్నదే దేవుని ప్రణాళికై ఉన్నదని ముస్లీంల విశ్వాసం. అందుకే దీన్ని పరమ నిష్టలతో ముస్లీంలు ఆచరిస్తారు. ముస్లీంలంతా గుమిగూడి 'తస్బి'(ఖురాన్ సూక్తులు) చదువుతూ పండుగ నమాజు(ఈద్గా)కు వెళ్లారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు..

# వివాహేతర మాయలో పడి.. భర్తను హత్య చేసిన భార్య..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీనితో గడివేములు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అనంతరం విచారణ చేపట్టారు. అయితే విచారణ చేపట్టిన పోలీసులకు అనుహ్యామైన నిజాలు బయట పడ్డాయి. గ్రామంలో వరుసకు మేన మామ అయిన వెంకటేశ్వర్లుతో వరలక్ష్మి కి వివాహేతర సంబంధం కొనసాగుతుందని ఆకోణము పోలీసులువిచారన చేపట్టారు. దీనితో శ్రీనివాసులు తన వివాహేతర సంబందంను అడ్డుగా ఉన్నాడని తనభర్తను తానే హత్య చేసి ఇంటి వెనుక బాగానే కాల్చి వేశానని ఒప్పుకున్నట్లు పోలీసులు అంటున్నారు. పాణ్యం సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గడిగరేవుల గ్రామంలో వరలక్ష్మి శ్రీనివాసులకు వివాహాంజరిగి ఇద్దరు పిల్లలు ఉన్నా రని చెప్పారు. శ్రీనివాసులకు మద్యంతాగే అలవాటు ఉందని చెప్పారు. దీనితో నిత్యాం అనుమానెం తో వేదిస్తున్నాడని ఏలాగైన అడ్డుతొలగించుకోవాలని తన మామ అయిన వెంకటేశ్వర్లు(వివాహేతర సంబందము)పెట్టుకున్న వ్యక్తి తో చర్చించి ఏకంగా హత్య చేయాలని పథకం వేసుకుని ఈనెల 10వ తేదిన తాగి ఇంటికి వచ్చిన భర్తశ్రీనివాసులను హత్య చేసింది. అనంతరం తన ప్రియుడు అయిన వెంకటేశ్వర్లుకు సమాచారం ఇచ్చి, అతని సహాయంలో ఇంటి వెనుక ఉన్న స్థలంలో యాసిడ్, పెట్రోలు పోసి మృతుడి దరించిన బట్టలతో కల్చి బూడిద చేసిందని చెప్పారు.అయితే ఏమి తెలియ నట్లు ఉండగా మృతుడి సెల్ పోన్,అలాగే బార్య వరలక్ష్మి సెల్ పోన్ సహాయంతో విచారణ చేపట్టా మన్నారు. దీనితో నిజము ఒప్పు కోవడంతో ప్రియురాలు, ప్రియుడిని అరెస్టు చేశామని చెప్పారు. పరాయి మగాడి మోజులో పడి పచ్చని సంసారాని పోగొట్టు కోవడమే కాకుండి భర్త కాలి బూడిద కాగా తాను తనప్రియుడు కూడా జైలు పాలు కావడముతో పిల్లలు అనాదలుగా మిగిలారు.

# ఉత్కంఠ భరితం..పిడకల సమరం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వైపు వర్గీయులు దేవుడుని గెలుపించుకున్నారు. ఈ పిడకల సమరం అరగంట సేపు సాగింది. 36 మంది గాయాలు ఈ పిడకల సమరంలో గాయాలపాలైన భక్తులు ఆలయానికి వెళ్ళి కాల్చిన పిడకల బూడిదను గాయాలకు మందుగా పూసుకున్నారు. కాళీకాదేవి, వీరభద్రస్వామిల మధ్య ప్రేమ కోసం తలెత్తిన వివాదమే ఈ పిడకల ఉత్సవానికి కారణమైంది. వీరభద్రస్వామి ఉత్సవాలలో భాగంగా పిడకల సమరం రోజున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ రవిశంకర్‌రెడ్డి తో పాటు మరో ముగ్గురు సి.ఐ.లు, ఇద్దరు ఎస్సైలు 55 మంది పోలీసుల భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రాంప్రసాద్, ఎంపిటిసి చెన్నమ్మలక్ష్మి, నీటిసంఘం చైర్మన్ బసవరాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్, చోళ మల్లికార్జున నాయకులు, శేషిరెడ్డి, జి.కె.వీరేష్, అంగడి వీరభద్రప్ప, అంగడి వీరేష్, మాజీ డైరెక్టర్ ఉరుకుందు, శ్రీనువాసులు, లక్ష్మన్న, వెంగలాయదొడ్డి మల్లికార్జునరెడ్డి, కేదార్‌గౌడ్, మండల కార్యదర్శి విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు మరువలేనివి

**- ఆర్ ్ట్స అండ్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి**
**- ఎస్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించిన కరస్పాండెంట్**





**ఆదోనిలీగల్, మార్చి 20, ప్రభాతవార్త;** ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు మరువలేనివని, ఎస్ఎస్ఎస్ వలంటీర్లను ఆర్ ్ట్స అండ్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి అభినందించారు. శుక్రవారం స్థానిక కళాశాలలో ప్రతిభచాటిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ఆయన అభినందించారు. జాతీయ సమీక్యతా శిబిరం గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటక మరియు యూత్ ఎంపర్‌మెంట్ మరియు ఎస్ఎస్ అకాడమీ అండ్ రీసెర్చ్ మైసూరు వారు ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ సమీక్యతా శిబిరంలో రాయలసీమ విశ్వవిద్యాలయం తరపున ఆదోని ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మేఘనచ మహేష్‌లు పాల్గొన్నారన్నినరు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌లు అభినందించారు. మేఘన శాస్త్రీయ నృత్యం విభాగంలో మంచి ప్రతిభ కనబరిచారని తెలిపారు. వారి సేవలను కొనియాడారు. విద్యార్థులకు చదువుతో పాటు ఎన్ఎస్ఎస్‌లో చేరి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లిఫ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# యార్లపాటి శ్రీధర్ శర్మ ఇఫ్తార్ విందు ఏర్పాటు..



**వెల్దుర్తి, మార్చి 20, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని జామియా మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులకు వేద పండితులు యార్లపాటి శ్రీధర్ శర్మ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ప్రార్థనల అనంతరం ఆయన హాజరై ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీధర్ శర్మ మాట్లాడుతూ రంజాన్ మాసంలో చివరి రోజైన ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. వారు రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం గురువులు, పెద్దలు, యువకులు, చిన్నారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు వరాల జల్లు ప్రకటించిన సీఎం చంద్రబాబు

**- కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**



**ఆదోనిటౌన్, మార్చి 20, ప్రభాతవార్త;** యువకులంతా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, 20 లక్షల ఉద్యోగాల కల్పనేలక్ష్యంగా కూటమిప్రభుత్వం పని చేస్తోందని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో శుక్రవారం ఆమె స్థానికకార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు ఈ జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని తెలిపారు.

**- శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు..** జాబ్ క్యాలెండర్‌లో ప్రధానంగా విద్య, పోలీసు శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని... నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3 వేల ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1000 పోలీసు కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు. నోటీఫికేషన్ విడుదల నుంచి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ ముగిసేవరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్‌లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం సన్నద్ధమై పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించి పోస్టులను కైవశం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మధ్య దళాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ సమావేశంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, మాజీ కౌన్సిలర్ మారుతి, మాజీ ఎంపీపీ యూనిటీ ఇన్‌చార్జి మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ మాధవ్, బలదూరు బజారప్ప, యూనిట్ ఇన్‌చార్జి ఓంకార్, బూత్ ఇన్‌చార్జి మహాదేవ, బూత్ ఇన్‌చార్జి సాదిక్, దేవేంద్ర, కుప్పగల్లు హనుమంతు, చంద్ర, విజయ్, మాంత్రికి ముని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోసిగిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి..



**కోసిగి, మార్చి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసిగిలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి భారీ ట్రాఫిక్‌ను నియంత్రించాలని కోసిగి టీడీపి నాయకులు కర్నూలు ఎంపి బస్తిపాడు నాగరాజును కోరారు..మంత్రాలయం టీడీపి ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కోసిగి టీడీపి సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, అర్లబండ ప్రాథమిక సొసైటి అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, యువ నాయకులు జి.జ్ఞానేష్‌లు కర్నూలు సమీపంలోని పంచలింగాల గ్రామంలోని ఎంపి బస్తిపాడు నాగరాజును తన స్వగృహంలో కలిసారు..కోసిగిలోని పలు రైల్వే సమస్యలను ఎంపి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించేందుకు కృషి చేయాలని కోరారు..ఈ సందర్భంగా కోసిగిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి అలాగే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం గురించి ఎంపి దృష్టికి తీసుకెళ్లారు.. ముఖ్యంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్, పూణే-కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ రైళ్లను కోసిగిలో నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలనే అంశాలపై ఎంపితో చర్చించారు..కోసిగి గ్రామంలోని నడిబొడ్డున రైల్వే లైన్ ఉండడంతో నిత్యం రైళ్లు ఈ మార్గం గుండా తిరుగుతుండడంతో రైల్వే గేట్ పడుతోందని, దీంతో సుమారు అర్ధ కిలోమీటర్ వరకు ప్రధాన రహదారిలో వాహనాలు నిలిచి పోతుండడంతో జనజీవనానికి కష్టతరమవుతోందని వారు వివరించారు.. రైల్వే బ్రిడ్జి వేస్తే ఈ ట్రాఫిక్‌ను కాస్తా నియత్రించవచ్చని వారు పేర్కొన్నారు..కోసిగి నుండి పలు ప్రాంతాలకు ప్రజలు వెలుతున్నారని, కావున ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ కోసిగి స్టేషన్‌లో నిలుపుదల చేయాలని కోరుతూ వినతి పత్రంను అందించారు.. దీనికి ఎంపి బస్తిపాడు నాగరాజు స్పందించి ఈ రైల్వే సమస్యలను పార్లమెంట్‌లో రైల్వే మంత్రికి నివేధించి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు..

# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి



**కొత్తపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:** పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని పశువైద్యులు డా.ఆశోక్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో గాలికుంటు టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 29 వరకు మండలంలోని అన్నిగ్రామాల్లో 4 నెలలు పైబడిన పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం నందికుంట గ్రామంలో 150 పశువులకు గాలికుంటు టీకాలు వేశామని వ్యాధి నివారించడానికి క్రమం తప్పకుండా పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని రైతులకు తెలిపారు. ఈఅవకాశాన్ని రైతులు సది ్వనియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్య సహాయకుడు సి బాలు, అయ్యమ్మ, పాడిరైతులు పాల్గొన్నారు.

# 20 అకాల వర్షం..రైతన్నకు తీరని నష్టం



**కొత్తపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:** మండలంలో అకాల వర్షం రైతన్నలను కంటతడి పెటిస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిందని ఆనందపడేలోపు నోటికి అందకుండా నష్టపోయే పరి స్థితి ఏర్పడింది. గత రెండురోజుల క్రితం మండలం లో కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న పంట, జొన్నపంటలు నేలకోరిగాయి. మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో సుమారు 150 ఎకరాల వరకు మొక్కజొన్న పంట సాగుచేశారు. బుధవారం కురిసిన అకాల వర్షానికి వంద ఎకరాల వరుకు పంట నేలకోరినట్లు రైతులు వాపోతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

# ఘనంగా పోలేరమ్మ తిరునాల

**- ఇబ్బందులు పడుతూ అమ్మవారి దర్శనానికి వెళ్తున్న భక్తులు**



**రుద్రవరం, మార్చి 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో శుక్రవారం ఘనంగా పోలేరమ్మ తిరునాల జరిగింది. పోలేరమ్మ తిరునాలను పురస్కరించుకొని గ్రామంలో వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గ్రామదేవతలుగా కొలువైన అమ్మవార్లకు భక్తులు తాము మొక్కిన మొక్కుబడులు భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని రుద్రవరం సమీపంలో వెలసిన సుంకులమ్మ అమ్మవారి గుడికి భక్తులు తాము మొక్కుకున్న కోర్కెలు తీర్చేందుకు వెళ్లాలంటే అమ్మవారి గుడిని చేరుకోవడానికి సరైన రహదారి లేక వరిమడి పొలాల గెట్ల వెంట నానా అవస్థలు పడుతూ అమ్మవారికి మొక్కలు తీర్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

# కోసిగిలో గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ..

**: కారణం లేకున్నా లోకల్ సెలవంటూ బడులు మూత.. : వరసగా నాలుగు రోజుల పాటు సెలవులు.. : పట్టించుకోని విద్యాధికారులు..**

**కోసిగి, మార్చి 20, ప్రభాతవార్త :** జిల్లా్లకు పశ్చిమ ప్రాంతమైన కోసిగిలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతోంది..అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడిన ఈ కోసిగి మండలంలో లోకల్ సెలవంటూ అకారణంగా బడులు మూత పడుతున్నాయి.. ఇందులో భాగంగానే శుక్రవారం మండలంలో బడులకు సెలవు లేకున్నప్పటికి కొన్ని పాఠశాలలు లోకల్ సెలవంటూ బడులను మూసివేసారు..దీంతో వరసగా నాలుగు రోజుల పాటు పాఠశాలలకు సెలవు వచ్చినట్లయింది..గురువారం ఉగాది సెలవు కాగా శుక్రవారం బడులు తెరవాల్సి ఉంది..కానీ ఈ రోజును లోకల్ సెలవంటూ ఎంఈవోకు వాట్సాప్ ద్వారా లెటర్ పెట్టారు.. శుక్రవారం లోకల్ సెలవు తీసుకుంటే శనివారం రంజాన్ పండుగ సెలవు ఆ మరుసటి రోజు ఆదివారం ఇలా చూస్తే గురు, శుక్ర, శని, ఆదివారంతో కలిపి వరసగా నాలుగు రోజుల పాటు బడులకు సెలవు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రణాళికను చేసుకున్నారు..ఇక లోకల్ సెలవు అంటే పాఠశాల ఉన్న గ్రామంలో ఏదైన ఉత్సవం గానీ, దేవర గానీ, గ్రామస్థాయిలో గ్రామస్థులందరూ ఏదైన కార్యక్రమం చేపట్టినప్పుడు గ్రామస్థుల సహకారంతో బడులకు లోకల్ సెలవును ఇచ్చుకునే విధంగా ప్రభుత్వం సంవత్సరంలో మూడు లోకల్ సెలవులను ఇస్తుంది.. అదీ తప్పనిసరి పరిస్థితి ఉంటేనే సెలవును మంజూరు చేసే అధికారం మండల విద్యాధికారి ఉంటుంది..లోకల్ సెలవు కావాలంటే ముందు రోజే ఎంఆర్సీకి వెళ్లి ఎంఈవోకు లెటర్ ఇచ్చి అందులో ఎంఈవో సంతకం చేస్తేనే లోకల్ సెలవుకు ప్రాధాన్యత ఉంటుందని విద్యావేత్తలు తెలుపుతున్నారు.. కానీ ఇక్కడ శుక్రవారం ఉదయం చరవాణిలో లెటర్ పంపితే ఎంఈవో దీనిని ఆమోదించడం జరిగింది..ఇది ఎంత వరకు సమాంజసమని కొందరు విద్యాధికారులు విస్మయ మొందుతునా్నరు..ఈ లోకల్ సెలవు గురించి కొంతమంది ఉపాధ్యాయులను విచారిస్తే..మాకు లోకల్ సెలవులు మూడు ఉంటాయని వాటిని వాడుకునా్నమని ప్రభుత్వ సూచనల మేరకే లోకల్ సెలవులను వినియోగించుకున్నా మని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం విశేషం..కానీ లోకల్ సెలవులు మూడు తీసుకోవచ్చు..అయితే అవసరం ఉన్నప్పుడే వీటిని ఉపయోగించుకోవాలని, వరసగా సెలవులు ఉన్నప్పుడు ఈ లోకల్ సెలవులను తీసుకోరాదనే నిబంధనను ఉల్లంఘించినట్లు తెలుస్తోంది..మండలంలోని కడదొడ్డి, పలె్లపాడు, సజ్జలగుడ్డం, చింతకుంట పాఠశాలలు లోకల్ సెలవులను ఇచ్చుకున్నారు.. ఇందుకు కారణం ఉగాది పండుగ మరుసటి రోజు గ్రామంలో రంగులు చల్లుకుంటారనే కారణం చూపుతూ ఈ లోకల్ సెలవును ఇచ్చుకున్నారు. అయితే లోకల్ సెలవు ఇచ్చుకున్న గ్రామాలలో ఎలాంటి సంబరాలు చేసుకోలేదని తెలుస్తోంది..ఈ విషయాన్ని గ్రామస్తుల దృష్టికి తీసు కెళ్తే ఉగాది మరుసటి రోజు ఎలాంటి సంబరాలు చేసుకోవడం లేదని గ్రామస్తులు తెలుపుతుండడం విశేషం..మరి ఇన్ని జరుగుతున్నా ఎంఈవోలు ఎలాంటి విచారణ చేపట్టక లోకల్ సెలవును మంజురు చేయడం గమనార్హం..

**ఎంఈవో వివరణ:-** కోసిగి మండలంలోని నాలుగు పాఠశాలలు లోకల్ సెలవు ఇచ్చి బడులను మూత వేయడంపై ఎంఈవో బాలయ్యను వివరణ కోరగా.. ప్రతి పాఠశాలకు సంవత్సరానికి మూడు సెలవులుంటాయనా్నరు..వీటిని ఎప్పుడైన అత్యవసర పరిస్థితుల్లో వాడుకునే విధంగా ప్రణాళిక ఉంటుందన్నారు..అలాగే లోకల్ సెలవులు తీసుకున్న ప్రాఠశాలల గ్రామాల్లో ఉత్సవాలు ఉన్నాయని పిల్లలు బడికి రారని ఉపాధ్యాయులు లోకల్ సెలవును పెట్టుకున్నారని తెలిపారు..వరసగా సెలవులు ఉంటే లోకల్ సెలవు ఇవ్వరాదని, తప్పనిసరి పరిస్థితి ల్లోనే ఈ లోకల్ సెలవులను వినియోగించుకోవాలని సూచించారు..లోకల్ సెలవులు ఇచ్చిన చోట విచారిస్తామన్నారు..

## యువత పోటీ తత్వాన్ని పెంచుకోవాలి



**ప్యాపిలి, మార్చి 20, ప్రభాతవార్త :** యువత పోటీ తత్వాన్ని పెంచుకోవాలని క్యారం బోర్డు పోటీల నిర్వాహకులు కోరారు. ప్యాపిలి పట్టణంలో ఫ్రెండ్స్ కేఫ్ లోని శుక్రవారం రోజు ఉగాది పండగ సందర్భంగా జిల్లాస్థాయి క్యారం బోర్డు పోటీలను నిర్వహించారు. పోటీలలో 34 జట్లు పాల్గొన్నాయి. పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన గుత్తికి చెందిన ఫారుక్, వేణు, లకు మొదటి బహుమతిగా పదివేల రూపాయలను దాతలు శివ అండ్ చంద్ర బ్రదర్స్ అందించారు. రెండవ స్థానంలో నిలిచిన డోన్ కు చెందిన ఉమేయన్, ఆరిఫ్ రెండవ బహుమతిగా ఐదు వేల రూపాయలను డోన్ లోని వాణి మల్టీస్ స్పెషలిస్ట్ హాస్పిటల్ నిర్వాహకులు అందించారు. మూడవ స్థానంలో నిలిచిన ప్యాపిలికి చెందిన రామకృష్ణ, రంగస్వామికి మూడో బహుమతిని ప్యాపిలిలోని పబ్లిక్ స్కూల్ లక్ష్మిరెడ్డి అందించారు. పోటీల నిర్వహణకు సహకారం అందించిన సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై నాగార్జున్ రెడ్డికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రహంతుల్లా (వార్త) , జయచంద్ర, అలిపిర, జింకల సుధాకర్, మహేష్, మధు, వరుణ్, పార్థసారధి,రమేష్, మహబూబ్ బాషా, గోవిందరెడ్డి, మహేంద్ర, పూజారి శీను పాల్గొన్నారు.

## గేట్ పరీక్షలో మెరిసిన ఆణిముత్యం..

**: జాతీయస్థాయిలో 45వ ర్యాంకు సాధించిన రామ్ చరణ్.**



**కర్నూలు సీటీ, మార్చి 20, ప్రభాతవార్త :** ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించిన గేట్ పరీక్షలో కర్నూలు జిల్లా, గూడూరు నగరానికి చెందిన ఎరుకల చెరువు బోయ రామ చంద్రుడు, లక్ష్మీ నరసమ్మ తనయుడు రామ్ చరణ్ జాతీయ స్థాయిలో 45వ ర్యాంకు దక్కించుకున్నారు . గూడూరు నగరం లోని జ్యోతి హై స్కూల్లో చదువుకున్న రాంచరణ్ 2020 సంవత్సరంలో సంభవించి న కరోనా సమయంలో పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. ఆ తర్వాత నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లమా చేశారు. అనంతరం కర్నూల్లోని పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తిచేసి, ఇటీవల నిర్వహించిన గేట్ పరీక్షలో 45 వ ర్యాంకు సాధించారు. తన విజయానికి గల కారణాలను రామ్ చరణ్ వివరిస్తూ, కర్నూల్ నగరంలోని బిర్లా కాంపౌండ్ సమీపంలో తన గురువు అబ్దుల్ అజీజ్ ఏర్పాటు చేసిన ఆల్ ఇకిరా స్మార్ట్ అకాడమీలో శిక్షణ పొందినట్లు తెలిపారు. అకాడమిలో సుమారు 20 మంది విద్యార్థులు శిక్షణ పొందగా ,అందులో ఆరు మంది జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. మోహన్ 89 వ ర్యాంకు సాధించగా ,భరత్ 398వ ర్యాంకు ,వేణు 424 ర్యాంకు, సురేంద్ర 437 వ ర్యాంకు ,సుమంత్ 11 10 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. తన విజయానికి తన తల్లిదండ్రులు, గురువులు, బంధువుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని, జాతీయ స్థాయిలో 45 ర్యాంకు సాధించిన రామ్ చరణ్ తెలిపారు. తన ర్యాంకుకు జాతీయస్థాయిలో ఉన్నత మైన ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తాను గేట్ మెకానిక్ లో మంచి ర్యాంకు సాధించి ఉద్యోగం పొందాలని లక్ష్యంగా ఉండేదని,గేట్ ప్రొడక్షన్లో 45వ ర్యాంకు రావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అశ్వవాహనసేవపై ఉత్సవమూర్తులు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 20, ప్రభాతవార్త :** ఉగాది మహోత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ,అమ్మవారికి భ్రమరాంబాదేవి నిజాలంకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వాహనసేవలో భాగంగా శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది. అశ్వవాహనాదీశులైన శ్రీస్వామి అమ్మవార్లను దర్శించడం వలన సమస్యలు తీరిపోతాయని,సంతానార్ధులకు సంతానం కలుగుతుందని చెప్పబడుతోంది.



**నిజాలంకరణ:-**ఉగాది మహోత్సవాలలో చేయబడుతున్న అలంకారంలో భాగంగా ఈ సాయంకాలం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని భ్రమరాంబాదేవి నిజాలంకరణ స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.అష్టభుజాలు కలిగిన ఈ దేవి శూలం,బాకు,గద,ఖడ్గం,విల్లు,డాలు,పరిగ మొదలైన ఆయుదాలను ధరించి జగన్మాతగా దర్శనమిచ్చింది.అమ్మవారి నిజాలంకరణ దర్శనం వలన సమస్యలన్ని తొలగిపోతాయి,సకల శుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది.కాగా పూజాదికాల తరువాత ఆలయప్రాంగణంలో ప్రదక్షణగా ఉత్సవమూర్తులకు ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది. సాయంకాలం జరిగిన ప్రాకారోత్సవంతో ఉగాది ఉత్సవాలు ముగిసాయి.

## మూల పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**- మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ దిలీప్‌కుమార్‌రెడ్డి**

**- సీనియర్ నాయకులు బిడుదూరి సీతారామ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి**



**గడివేముల, మార్చి 20, ప్రభాతవార్త;** భక్తులు భక్తితో కొలిచే వారికి కోరికలు తీర్చే కల్పవల్లిగా... ఏ దిక్కు లేని వారికి తానే సర్వమని ఆదుకునే దేవతగా పేరుగాంచిన శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా శుక్రవారంనాడు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బిడుదురు సీతారామ్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, పాణ్యం మార్కెట్ డైరెక్టర్లు షణ్ముఖరెడ్డి, రమణారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డిలు శ్రీ మూల పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, ఆకు పూజలు నిర్వహించారు. పూజలనంతరం ఆలయ అదధకారి టి.హనుమంతరావు, ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి పూలమాలతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, వర్షాలు సరైన సమయానికి కురిసి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మూల పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంట రామచంద్రారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పంట వంశీధర్‌రెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి, గణేష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భోగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కంది శ్రీనివాసులు, గిరిబాబు, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి..

**- మరొకరికి తీవ్ర గాయాలు**

**దేవనకొండ, మార్చి 20, ప్రభాతవార్త;** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మతిచెందగా... మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మండలంలోని కప్పట్రాళ్ల బస్టాడు సమీపంలోని డీజిల్ మిట్ట దగ్గర చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గొనెగండ్ల మండలం పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన విష్ణు(24) అనే యువకుడు, దేవర కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి కప్పట్రాళ్ల గ్రామానికి అంజి ఇద్దరు కలిసి బైకుపై పిల్లిగుండ్ల గ్రామానికి వెళ్లి తిరిగి కప్పట్రాళ్ల గ్రామానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విష్ణు మృతి చెందగా అంజి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చిన్నపిల్లల కిడ్నీ వైద్యము కూడా నంద్యాలలో అందుబాటు



**నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి :** చిన్న పిల్లలకు కిడ్నీల వ్యాధి నివారణ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా నంద్యాలలో ఏర్పాటు చేశారని ఐయంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టరు రవికృష్ణ చెప్పారు. శుక్రవారము స్థానిక పద్మవతి నగరు స్టేడియం ఎదురుగా ప్రమోద్ గ్యాస్ట్రో లివర్ కేంద్రము అసుపత్రి రాష్ట్ర ఐయంఏ మాజీ అధ్యక్షులు డాక్టరు రవికృష్ణ వాణికిడ్స్ చిన్న పిల్లల అసుపత్రినిహైదరాబాబు చిన్నపిల్లల వైద్యవిభాగ శాఖాధిపతి డాక్టరు రవీంద్రారెడ్డి లాంచనంగా ప్రారంబించారు. ఈసందర్భముగా డాక్టరు రవికృష్ణ మాట్లాడుతూ గతంలో చిన్న పిల్లలకు కిడ్ని వ్యాదుల ప్రభలితే ఇబ్బందులు పడే వారము అయితే నేడు అదికూడా నంద్యాలల్లో ప్రారంభము కావడము వారి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా పరికరాలు ఇక్కడే అందుబాటు ఉంటాయని చెప్పారు

## వైభవంగా తిమ్మరాయుడు తిరునాల ఉత్సవాలు



**క్రిష్ణగిరి, మార్చి 20, ప్రభాతవార్త :** మండల పరిదిలోని ఎరుకలచెర్వు గ్రామంలో తిమ్మరాయుడు తిరునాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం వేకువజాముననే దేవేరులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శుద్ద జలాలతో స్వామి వారిని అమ్మవారిని అభిషేకించిన వేద పండితులు అనంతరం విగ్రహామూర్తులకు నానావిధ పుష్పాలతో గంధకాది,పసుపు,కుంకుమల తో అలంకరించిన అనంతరం స్వామి వారికి అమ్మవారికి కల్యాణం కన్నుల పండువగా జరిపించారు. కల్యాణవేడుకలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిపారవశ్యంతో మునిగితేళారు. కల్యాణవేడుకలు ముగిసిన వెంటనే ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రభపైన ఉంచి దేవేరులకు ప్రభోత్సవం నిర్వహించారు ఈ తిరునాల సందర్బంగా గ్రామంలో సందడి నెలకొన్నది.అంగళ్లతో పిల్లల కోలాటాలతో ఊయలతో సందడి నెలకొన్నది. ఉత్సవాల సందర్బంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పౌరాణిక నాటక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ తిరునాల సందర్భంగా క్రిష్ణగిరి యస్.ఐ క్రిష్ణమూర్తి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 23న పట్టుబడ్డ వాహనాలు వేలం

**కోవెలకుంట్ల, మార్చి 20, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిదిలో వివిదకేసుల్లో పట్టుబడ్డ ద్విచక్రవాహనాలను వేలం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి సిఐ సందీప్‌యాదవ్‌చెప్పారు. శుక్రవారము అయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ అదికారి రవికుమారు అదేవాల మేరకు జిల్లా అసిస్టెంట్ సూపరడెంట్ వి.రాముడు అద్వర్యంలో ఈ నెల 23న వాహనాలను బహిరంగ వేలము వేస్తున్నట్లు చెప్పారు. ఈ వేలం ఉదయం 10గంటలకు స్టేషన్ అరుబయట ఐదు మోటారు బైకులను బహిరంగముగా వేలం నిర్వహిస్తున్నాము,. వేలంలో పాల్గొనే అసక్తి ఉన్న ఔత్సాహికులు ప్రభుత్వం నిర్వహించిన మేరకు దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని చెప్పారు. వేలం ముగిసన వెంటనే పాటలో నెగ్గిన వ్యక్తులు పాటపాడిన మొత్త0 చెల్లించి బైకును స్వాదీనము చేసుకోవాలని చెప్పారు.

## తాగునీటి కుళాయి ఏర్పాటు



**మంత్రాలయం, మార్చి 20, ప్రభాతవార్త;** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన తాగునీటి కుళాయిని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని బీసీ కాలనీలో ఈ కుళాయి ఏర్పాటు చేయడం జరిగింది. వేసవికాలం ప్రారంభం కావడాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకున్నట్లు భీంరెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. అనంతరం భీంరెడ్డికి కాలనీవాసులు ఘనంగా సన్మానం చేశారు.

## ఆస్పరిలో నూతన బొడ్రాయి ప్రతిష్టాపన

**ఆస్పరి, మార్చి 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నూతన బొడ్రాయిని శుక్రవారం ప్రతిష్టాపన చేశారు. గత ఏడాది నవంబరు 27న నూతనంగా ఊరు వాకిలి నిర్మించడం జరిగింది. ఊరు వాకిలి, బొడ్రాయి ఏర్పాటు చేయడంతో గ్రామానికి కొత్త శోభ అంతరించింది. ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు చేసి నూతన బొడ్రాయిని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ, కెడిసిసి మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ మూలింటి నారాయణ, గ్రామ పెద్దలు ప్రకాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంపయ్య, ఆలీ, రంగప్ప, గోవిందు, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పశుగ్రాసం దగ్ధం



**కొత్తపల్లి, మార్చి 20, ప్రభాతవార్తః** మండల పరిధిలోని గోకవరం గ్రామంలో శుక్రవారం పశుగ్రాసం అగ్నిప్రమాదానికి గురైంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గోకవరం గ్రామానికి చెందిన గుణంపల్లి చంద్రారెడ్డి అనే రైతు తన కళ్లంలో సుమారు పశువులకు ఆరు ట్రాక్టర్ల మేర పశుగ్రాసం నిల్వచేశాడు, నిల్వచేసిన పశుగ్రాసానికి శుక్రవారం ప్రమాదవశాత్తు పశుగ్రాసం పూర్తిగా దగ్ధం అయింది. సుమారు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లింది. పశుగ్రాసం దగ్ధమవడంతో రైతు ఆందోళన వ్యక్తం చేశారు.

## అప్పులభాధతో రైతు ఆత్మహత్య



**జూపాడుబంగ్లా, మార్చి 20,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జూపాడుబంగ్లా ఎస్ఎస్‌సి క్వాటర్స్‌లో నివాసం ఉంటున్న సంగిరెడ్డి అశోక్ (30) అనే వ్యక్తి అప్పుల బాధతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడు గత కొంత కాలంగా సుమారు 10 ఎకరాల పొలంను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. అయితే వ్యవసాయ పెట్టుబడులకు, కౌలుకు సుమారు రూ.10 లక్షలు దాకా పలువురితో అప్పులు చేశాడు. పంటలు సరిగా చేతికి రాక అప్పులు ఎలా తీర్చాలనే మనో వ్యాదితో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని కుటుంబీకులు తెలిపారు. మృతుని భార్య రేణుక, పిల్లలు ఉగాది పండుగకు పుట్టినిలు అయిన చిందుకూరుకు వెళ్ళగా అశోక్ తల్లితో అప్పుల గురించి తెలుపుతు భాధపడి రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

## అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అయిన నిరుపేదలకు అందని ఇళ్ళు

**- 24న ధర్నా**



**నంద్యాల హోస్పటల్,మార్చి 20,ప్రభాతవార్త:** న్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, అధికారం చేపట్టి రెండేళ్ళు అయినే ఇంత వరకు నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కాని ఇళ్ళు కాని ఇవ్వలేదని వీటిపై నిరసన తెలిపేందుకు ఈ నెల 24న తహాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో ధర్నా పోష్టర్లను విడుదల చేశారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హాజరయిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతు ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఊరూరా తిరిగి నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ళ స్థలాలు, రూ.4 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని ఆర్భాటంగా ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్న ఆ ఊసే లేదన్నారు. కావున రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 24న చేస్తున్న ధర్నా చేయడం జరుగుతుందని, ప్రభుత్వం స్పందించక పోతే నంద్యాల పట్టణంలో నిరవదిక నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డి.శ్రీనువాసులు, ఎస్.బాబాఫక్రుద్దీన్, నాగరాముడు, మురలీధర్, లక్ష్మిదేవి, సోమన్న, హరినాథ్, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 23న ఛలో విజయవాడ



**నందికొట్కూరు,మార్చి 20,ప్రభాతవార్త:** ఈ నెల 23న నాలుగు లేబర్ కోడ్లు రద్దుఆ చేయాలని కోరుతు విజయవాడలో జరిగే కార్మీక ర్యాలీని జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అరుణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు చారిత్రాత్మక మేడే పోరాటం ద్వారా కార్మీకులు సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చున్నారని, వలసై పాలకుల కాలంలోనే పోరాడి సాదించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టానికి సవరణలు ప్రతిపాధించి కార్మీకుల ప్రాతమిక హాక్కును దెబ్బతీసే కుట్రలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కావున కార్మీకుల హాక్కుల సాధన కోసం చేసే మహ ర్యాలీని అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శిలు గోవిండ్, శేఖర్, కోశాధికారి తిమ్మన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కఠిన శ్రమ పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదు



**తుగ్గలి,మార్చి 20,ప్రభాతవార్త:** కఠిన శ్రమ పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని జొన్నగిరి గ్రామానికి చెందిన షేక్ మునీర్ నిరూపించారు. తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామానికి చెందిన షేక్ మునీరు ఇటీవలే విడుదలైనే గేట్-2026 ఫలితాల్లో మునీర్ జాతీయ స్తాయిలో 5వ ర్యాంక్ సాదించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. విద్యార్థి తండ్రి అల్లాబకాష్ ఒక చిన్న పంచర్ బంకు నడుపుకుంటూ కుటుంబవాన్ని పోషిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కుమారుడిని ఉన్నత చదువులు చదివించారు. ఈ సందర్బంగా షేక్ మునీర్ మాట్లాడుతు తన తల్లిదండ్రులు అద్యాపకుల ప్రోత్సాహం వల్లే ఈ ఘనత సాధించానన్నారు. గేట్‌లో మంచి ర్యాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. సివిల్ సర్వీసులో రాణించి దేశానికి సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. మంచి ర్యాంక్ సాధించిన మునీరును గ్రామస్తులు అభినందించారు.

## నిరక్షరాస్యులకు బదులు చదువుకున్న వారితో పరీక్షలు



**తుగ్గలి, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్షరాంధ్ర కార్యక్రమం తుగ్గలి మండల కేంద్రంలో అబాసుపాలైంది. రాష్ట్రంలో 15-59 ఏళ్ల వయస్సు గల నిరక్షరాస్యులను ముఖ్యంగా మహిళలు మరియు వయోజనులను అక్షరాస్యులుగా మార్చి 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేలనే లక్ష్యంతో నిర్వహించాల్సిన ఈ పరీక్షలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తప్పుదోవ పట్టాయి. నిభంధనల ప్రకారం చదవురాని వారిని గుర్తించి వారికి కనీస అక్షర జ్ఞానాన్ని కల్పించి అక్షర జ్ఞానం కోసం పరీక్షలు రాయించాలి. అయితే మండల కేంద్రమైన తుగ్గలిలో నిర్వహించిన అక్షరాంధ్ర కార్యక్రమంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పరీక్షా కేంద్రంలో నిరక్షరాస్యులు కూర్చోని రాయాల్సిన చోట చదవుకున్న వారు కూర్చోని శ్రీశక్తి ఉపాది కార్యాలయం సిబ్బందితో పాటు మరి కొంత మంది చదువుకున్న వారు పరీక్షలు రాసి నిరక్షరాస్యులు పరీక్షలు రాసినట్లు మార్కులు వేసి చిత్రీకరించడంతో మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేవలం గణాంకాల కోసం లక్ష్యాలను పూర్తి చేశామనిపించుకోవడం కోసం మండల అదికారులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని స్తానికులు మండిపడుతున్నారు. నిజమైన నిరక్షరాస్యులకు అందాల్సిన విద్యా ఫలాలు అందకుండా పోతున్నాయని,విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాదికారుల పర్యవేక్షణ లేక పోవడం వలనే కిందిస్థాయి సిబ్బంది ఇలా చదువుకున్న వారితో పరీక్షలు రాయించి మమ అనుపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆశయాలనుపక్కన పెట్టి తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని ముగించిన అధికారులపై ఉన్నతాదికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉగాది సందర్భంగా యువత భవిషత్తుకు జాబ్ భరోసా

**: పస్పిల్ మున్నా**




**ఆత్మకూరు, మార్చి 20, ప్రభాతవార్త :** ఉగాది పర్వదినం సందర్బంగా నిరుద్యోగుల కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ ప్రకటించడం హర్షణీయమని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడాతు ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోవైపు యువ నాయకుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్టానికి భారీ పరిశ్రమలు తీసుకొనివస్తూనే, జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ నిరుద్యోగులను నిండా ముంచారని,యువత ఆశలను అడియాశలు చేశారని విమర్శించారు. నిరుద్యోగుల ఉసురు తగిలి గత ఎన్నికల్లో జగన్ 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఉగాది పర్వదినం సందర్బంగా 10,060 పోస్టులతో కూడిన భారీ జాబ్ క్యాలెండర్ ను విడుదల చెయ్యడం నిరుద్యోగులకు నిజమైన పండుగ అని తెలియజేశారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని,ఇది రాష్ట్ర యువత భవిషత్తుపై కూటమి ప్రభుత్వానికి ఉన్న అంకిత భావాన్ని చాటుతుందని పేర్కొన్నారు.పారదర్శకమైన నియమాకల ద్వార నిరుద్యోగుల ఆశలను నెరవేరుస్తున్న ఈ శుభ పరిణామాన్ని రాష్టా యువత అందిపుచ్చుకొని,తమ కలలను సాకారం చేసుకొని కుటుంబాలతో ఆనందంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఆళ్లగడ్డలో ఈద్గా వద్ద ఈద్ ఉల్‌ఫితర్



**ఆళ్లగడ్డ, మార్చి 20, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండలంలోని ముస్లీం ప్రజలందరికి ముందుగా ఈద్ ఉల్‌ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ప్రధాన ఖాజీ మహమ్మద్ జాఫర్ సాధిక్ తెలిపారు. శుక్రవారం స్థానిక తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9 గంటలకు ఆళ్లగడ్డ పట్టణంలోని ఈద్గా వద్ద సామూహిక ఈద్ ఉల్‌ఫితర్ చదవడం జరుగుతుందన్నారు. నవాజ్‌కు వచ్చే ముస్లీం సోదరులకు ఈద్గాకు రాకముందే ఫిత్ర ఇచ్చిరావాలని కోరారు. 30 రోజుల పాటు కఠిన ఉపవాసాలు ఉండి అల్లా అజ్ఞను ప్రవక్త పద్దతుల్లో అనుసరించిన ముస్లీం సోదరులు శనివారం జరిగే సామూహిక ప్రత్యేక నమాజ్‌లో అల్లా వద్ద ప్రత్యేకంగా దువా చేసి ఆయన కరుణను పొందాలని తెలిపారు.

04 page 21_04 page 21.qxd 20-03-2026 PM 11:38 Page 1



# నిర్దేశిత లక్ష్యాలకు రెట్టింపు సాధించాలి



**కర్నూలు, మార్చి 20, ప్రభాతవార్త :** జిల్లాలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జి.డి.డి.పి (గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రోడక్ట్) లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి కంటే రెట్టింపు సాధన లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జి.డి.డి.పి, కీలక పనితీరు సూచికలు (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్)పై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు మాత్రమే పరిమితం కాకుండా, వాటిని మించి సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి మండలం, నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించి, వారు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రభుత్వ పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. పర్యటనల అనంతరం సమగ్ర నివేదికలు సమర్పించి, సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వసతి గృహాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల పనితీరుపై అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. జిల్లాలో తలసరి ఆదాయం పెంపు కోసం వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలలో ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. విద్యారంగంలో మెరుగైన ఫలితాల సాధన ద్వారా ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించాలన్నారు. పాఠశాలల మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను సమీక్షించి లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. పెండింగ్ పనులను వేసవి సెలవుల్లో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి ఇంటికి మౌలిక సదుపాయాల సర్వే జిల్లాలోని ప్రతి ఇంటికి గృహం, తాగునీరు, విద్యుత్, శానిటేషన్, గ్యాస్, ఇంటర్నెట్ వంటి మౌలిక సదుపాయాలపై సమగ్ర డేటా సేకరించాలని ఆదేశించారు. లేని సదుపాయాల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పి4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానం చేసి పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువుల పూడిక తొలగింపు, కాలువల శుభ్రత, మైక్రో ఇరిగేషన్ మరమ్మతులు వంటి పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను 24 గంటల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బయల్పడిన.. సంగమేశ్వర గర్భాలయం

**కొత్తపల్లి, మార్చి 20, ప్రభాతవార్తః**

శ్రీశైల జలాశయ నీటిమట్టం క్రమంగా తగ్గడంతో సంగమేశ్వర గర్భాలయం బయటపడింది. నీటిలో బయటపైన వినాయకుడు, ఇతర దేవత మూర్తులకు ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. శుక్రవారం శ్రీశైల జలాశయం నీటిమట్టం 839 అడుగులకు చేరింది. ఆలయ ప్రహరీ లోపల ఉండే రెండు అడుగుల నీళ్ల బయటకు వెళ్లితే శ్రీశైల జలాశయంలో 837 అడుగులకు చేరుకుంటే వేపదారి శివలింగం దర్శనభాగ్యం కలుగుతుందని ఆయన తెలిపారు. ఎండల తీవ్రతకు క్రమంగా ఎగువ ఉమామహేశ్వర ఆలయం నుంచి దిగువ ఉన్న సంగమేశ్వర ఆలయ రహదారి ఏర్పడుతుందన్నారు. ప్రాచీన సంగమేశ్వరాలయం శుభ్రం చేస్తామన్నారు. అంతవరకు ఆలయంలో ఆలయప్రాకారంలో



బురదనీరు ఉంటుందన్నారు. 23వ తేది సోమవారానికి సంగమేశ్వరునికి తొలిపూజ జరిగే అవకాశం ఉందని ఆలయ పురోహితులు వివరించారు.

# అహోబిలంలో టెబుల్ టెన్నిస్ క్రీడాకారిని సైనా జైస్వాల్ పూజలు



**ఆళ్లగడ్డ, మార్చి 20, ప్రభాతవార్తః** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ప్రపంచ టెబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, బాల మేధావి సైనాజైస్వాల్ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఎగువ అహోబిల క్షేత్రాలను ఆమె సందర్శించి శ్రీస్వామివారి ఉంజల సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈసందర్భంగా వేదపండితులు ఆమెకు ఘనస్వాగతం పలికి శ్రీలక్ష్మీనరసింహస్వామి అష్టోత్తర పూజలు, మహాలక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం వేదపండితులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులు అందించారు.

# మారెమ్మ అశిస్సులకు గ్రామానికి మెండుగా కలుగాలి



**నంద్యాల, మార్చి 20,ప్రభాతవార్తప్రతినిధి :** భగవంతుని అశిస్సులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వెలిసిన గ్రామ దేవతల అశిస్సులు పల్లె ప్రజలకు మెండుగా ఉండాలని నంద్యాల మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మనందరెడ్డి అన్నారు. గోస్పాడు మండలంలోని నాగులవరము గ్రామంలో జరిగే మారెమ్మ జాతరకు నంద్యాల మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మనందరెడ్డి హాజరు అయ్యారు అక్కడ గ్రామ తెలుగు దేశం నాయకులు నరేంద్రనాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి నాగభూషణంరెడ్డి, నాగేష్లు అయనకు ఘన స్వాగతము పలికారు.అనంతరము అయన గ్రామ దేవత అయిన మారెమ్మకు గుడిలో పూజలు చేశారు. అటు తర్వాత గ్రామస్తులతో మమేకమై వారి సాదక బాదలు అడిగి తెలుసుకున్నారు

# వైసిసి సీనియర్ నాయకుడును పరిమర్శించిన బుగ్గన, పోచా



**నంద్యాల, మార్చి 20,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మాజీ కౌన్సులర్ వైసిపి సీనియర్ నాయకులు దేశం సుదాకరరెడ్డిని రాష్ట్ర మాజీ అర్థిక శాఖ మంత్రి బుగ్గన.రాజేంద్రనాదరెడ్డి, మాజీ యంపి పోచాబ్రమ్మనందరెడ్డిలు పరామర్శించారు. ఇటీవల దేశం సుదాకరెడ్డి జన్మస్థమైన ఉయ్యాలవాడ మండలన రూపనగుడి గ్రామానికివెల్లి వస్తుండగద రోడ్డు ప్రమాదము జరిగింది. దీనితో అయనకు గాయాలు అయ్యాయి. చికిత్స అనంతరము స్వగృహంలోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన.రాజేంద్రనాదరెడ్డి, మాజీ యంపి పోచాబ్రహ్మనందరెడ్డిలె కలిసి వెల్లి అయనను పరామర్శించారు. అలాగే మాజీ మున్సుపల్ చైర్మన్ సుదాకరరెడ్డి సతీమణి దేశం సులోచనమ్మను ఓదార్చారు.

# నగరపాలక ప్రత్యేకాధికారిణి, కలెక్టరు రాజకుమారి



**నంద్యాల, మార్చి 20,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పరేషన్లు, మున్సుపాల్టికు ఎన్నికైన ప్రజాప్రతినిదులు పదవీ కాలం పూర్తి కావడముతో వాటిని ప్రభుత్వం ప్రత్యేక అదికారులను నియమించింది. నంద్యాలకు ప్రత్యేక అదికారిగా కలెక్టరు రాజకుమారిని ప్రభుత్వం నియమించింది. నంద్యాల మున్సుపల్ చైర్మన్గా ఎన్నికైన షేక్మాబున్నీసా పదవి కాలం ఈ నెల 17వ తేదికి ముగిసింది.దీనితో ప్రత్యేక అదికారిగా నంద్యాల కలెక్టరు రాజకుమారిని ప్రభ్తువం నియమించింది. దీనితో శుక్రవారము కమీషనరు ,సిబ్బంది కలెక్టరు కార్యాలయంకు వెల్లి అమెకుయ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతము పలికారు.

# యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరు,మార్చి 20,ప్రభాతవార్త:** యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం ఆల్లూరు గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు కూటమి ప్రభుత్వం కల్పించిందని, వీటితో పాటు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు సువర్ణావకాశం కల్పించేందుకు శ్రీపరాభవ నామ సంవత్సరం కానుకగా యువతకు బంగారు భవిషత్ అంధించేందుకు వివిధ శాఖల వారిగా భారీగా నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ ప్రదానంగా పోలీసు శాఖకు ప్రభుత్వం పెద్దపీట



వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే మెగా డియస్సీ ద్వారా ఉపాధ్యాయ పోష్టులను భర్తీ చేసిందని, ఉగాది కానుకగా నేడు డిఎస్సీని, జూనియర్ లెక్చరర్స్ పోష్టుల కోసం 3000ల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టిందని ఉన్నత విద్యను బలోపితం చేసే దిశగా వివిద యూనివర్శిటీలలో ఖాళీ ఉన్న 1500 అధ్యాపక పోష్టులను భర్తీ చేస్తోందని, పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూపు-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 వందల పోష్టులతో పాటు 1000 పోలీసు కానిస్టేబుల్, 400 ఎక్సైజ్శాఖ కానిస్టేబుల్ పోష్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారదర్శకతకు పెద్దపీట నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశకూ ఈ జాబ్ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. యువత ఎటువంటి గంధరగోళం లేకుండా తమ ప్రిపరేషన్ ప్రణాళిక బద్దంగా కొనసాగించే వీలు కలుగుతుందన్నారు. జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటనకే పరిమితం కాకుండా నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా అని ఆయన తెలిపారు.

# 31 లోగా బకాయి ఆస్తిపన్నులు చెల్లిస్తే 50 శాతం రాయితీ

**నందికొట్కూరు,మార్చి 20,ప్రభాతవార్త:** పట్టణ పురపాలక సంఘము పరిదిలోని ఆస్తిపన్ను, ఖాళీ స్థలాలపై బకాయిలను ఈ నెల 31 లోపు ఒకే సారి ఏక మొత్తంలో చెల్లిస్తే వారికి వడ్డీ యందు 50శాతం రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.58 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామి రెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలు ఆస్తిపన్నుల బకాయిలను సకాలంలో చెల్లి పట్టణాభివృద్ధికి సహాకరించాలని ఆయన తెలిపారు.

**25న మున్సిపల్ మార్కెట్ వేలాలు**

ఈనెల 25 న పురపాలక సంఘమునకు చెందిన



మార్కెట్ వేలాలు 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంభందించి సంత, దిన కూరగాయాల మార్కెట్, బస్టాండు ఫీజులు, జంతు వధశాల మరియు మాంసపు మార్కెట్ కు సంభింధించిన వేలాలు నిర్వహించబడుతాయని మున్సిపల్ కమీషనర్ తెలిపారు. ఈ నెల 23వ తేదీన నిర్వహించవలసి ఉండగా పరిపాలనా కారణముల దృష్టా 25.03.26కు వాయిదా వేసినట్లు కమీషనర్ పేర్కొన్నారు. ఈ వేలాల పట్ల ఆసక్తి కలిగిన వారు వాల్యూయేషన్ సర్టిఫికెట్తో పాటు ధరావత్తును కమీషనర్ నందికొట్కూరు మున్సిపాలిటి పేరుపై డి.డి. రూపంలో చెల్లించి బహిరంగ వేలం నందు పాల్గొన వచ్చని ఆయన తెలిపారు.

# ఎన్నికల జాబ్ క్యాలెండర్ హామిని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే అఖీల ప్రియ

**ఆళ్లగడ్డ, మార్చి 20, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిని నిలబెట్టుకునేందుకు ఎన్ని కష్టాలున్నప్పటికి హామి ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను, నిరుద్యోగ యువతీ యువకులను జాబ్ల పేరుతో నిండా ముంచారన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో నిరుద్యోగుల సమస్యలు, రైతుల సమస్యలు విన్నారన్నారు. గత ప్రభుత్వంలో లాగ కాకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఉగాది పండుగ సందర్భంగా జాబ్



క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందన్నారు. మొదటి జాబ్ క్యాలెండర్లో 15 వేల ఉద్యోగాలు, రెండవ జాబ్ క్యాలెండర్లో పదివేల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే సుమారు 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలిచిందన్నారు. అందుకు ప్రజలందరి తరుపున నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆళ్లగడ్డ ప్రాంతాలో ఇచ్చిన మాట ప్రకారం 5 వేల ఉద్యోగాలకు గాను ఇప్పటికే 700 ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి రారు కానీ ప్రభుత్వం ఇచ్చే జీతాలు మాత్రం కావాలి అని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయలేదని అందుకే వైసీపీని ప్రజలు నమ్మలేదు కాబట్టి దారుణమైన ఫలితాలు వారికిచ్చారన్నారు.

# బైలుప్పలలో చెన్నకేశవస్వామి జాతర మహోత్సవం

**– ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక పూజలు**

**గోనెగండ్ల,మార్చి,20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైలుప్పలలో ఉగాది పర్వదిన ం సందర్భంగా శుక్రవారం చెన్నకేశవస్వామి జాతర మహోత్సవం భక్తులుభక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా జరుపుకున్నారు. ఈ జాతరను ఐదు రోజుల పాటు ఘనంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా శుక్రవారం వసంతోత్సవంను ఆనందోత్సవాలమద్య ఘనంగా జరుపుకున్నారు. స్వామి వారి జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుండే గాక ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.స్వామి వారి దేవాలయంను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామంలో జాతర సందర్భంగా నాటకాలు, నృత్య,గీతాలాపట కార్యక్రమాలు చేపట్టారు.అలాగే



శుక్రవారం సాయంత్రం అంగరంగవైభవంగా ప్రభోత్సవంను వైభవంగా జరుపుకున్నారు.100 అడుగుల ప్రభను ప్రత్యేకంగా అలంకరించి అంజినేయ స్వామి దేవాలయం నుంచి ఈశ్వరదేవాలయం వరకు ప్రభోత్సవం చేపట్టారు.పలు రాజకీయ పార్టీల నాయకులు జాతర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు .మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**– ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక పూజలు ః**

బైలుప్పలలో వెలసిన చెన్నకేశవస్వామి జాతర కార్యక్రమానికి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడి పాల్గొన్నారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.మొక్కులు తీర్చుకున్నారు.100 అడుగుల ప్రభోత్సవం ను బీవీ పూజలు చేసి ప్రారంభించారు.ఈ ప్రభోత్సవం కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# అశ్వవాహనసేవపై.. ఉత్సవమూర్తులు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి20, ప్రభాతవార్త :** ఉగాది మహోత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు అశ్వవాహన సేవ, అమ్మవారికి భ్రమరాంబాదేవి నిజాలంకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వాహనసేవలో భాగంగా శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాది కాలు నిర్వహించబడ్డాయి.తరువాత ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది.అశ్వవాహనాదీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన సమస్యలు తీరిపోతాయని,సంతానార్థులకు సంతానం కలుగుతుందని చెప్పబడుతోంది.

**నిజాలంకరణ:** ఉగాది మహోత్సవాలలో చేయబడుతున్న అలంకారంలో భాగంగా ఈ సాయంకాలం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని భ్రమరాంబాదేవి నిజాలంకరణ స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.అష్టభుజాలు కలిగిన ఈ దేవి శూలం, బాకు, గద, ఖడ్గం, విల్లు,డాలు,పరిగ మొదలైన ఆయుదాలను ధరించి జగన్మాతగా దర్శనమిచ్చింది.అమ్మవారి నిజాలంకరణ దర్శనం వలన సమస్యలన్నీ తొలగిపోతాయి,సకల శుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది.కాగా పూజాదికాల తరువాత ఆలయప్రాంగణంలో ప్రదక్షణగా ఉత్సవ మూర్తులకు ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది.సాయంకాలం జరిగిన ప్రాకారోత్సవంతో ఉగాది ఉత్సవాలు ముగిసాయి.

# నేడు పట్టణంలో రంజాన్ వేడుకల హాజరవుతున్న ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు మార్చి 20 ప్రభాతవార్త :**



పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుంటున్న సందర్భంగా నేడు పట్టణంలో మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నట్లు సమాచారం 30 రోజులపాటు ఉపవాస ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని నేడు ఆత్మకూరు ప్రాంతంలో రంజాన్ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు ఈ నేపథ్యంలోని మత పెద్దలకు ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్న ప్రతి కుటుంబానికి ప్రేమ అభిమానం శాంతి కరుణ చూపించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ముస్లిం సోదరుల అభిమానాన్ని చాటుకునేందుకు ముందుకు వెళ్తున్నారు నేడు పవిత్ర మైన రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలో అన్ని మసీదులు రంజాన్ వేడుకలకు ప్రత్యేక అలంకరణలతో ముస్తాబయ్యాయి రెండు రోజుల నుంచి ఆత్మకూరు పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలో రంజాన్ వేడుకలు ప్రారంభమయ్యాయి ఈ వేడుకలకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నారు

# కర్నూలులో ఆర్యవైశ్య మహాసభ

**కర్నూలు సీటీ మార్చి 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ 2026 20028 పదవినీ రాయలసీమ ప్రాంతానికి కేటాయించారు. ఇందుకు సంబంధించి రాయలసీమ జోనల్ ఆఫీసు (టీజీ వెంకటేష్ ఆర్యవైశ్య హాస్టల్ నంద్యాల రోడ్డు) నందు ఈరోజు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రేపు ఉదయం హ్యూనిటీ అనంతరం 11 గంటలకు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధుల సమావేశం కలదు. కావున మిత్రులందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కోరారు. .

# బనగానపల్లెలో రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాటసాని ఓబుల్ రెడ్డి



**బనగానపల్లె, మార్చి 20 ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట షియా ఇబాదత్ ఖానా నిర్వాహకుల ఆహ్వానం మేరకు నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత గురువు మోలానా ఔన మహమ్మద్ గారికి కాటసాని ఓబుల్ రెడ్డి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, రంజాన్ మాసం కేవలం ఉపవాసాలకే పరిమితం కాకుండా మనసు శుద్ధి, దయ, సహనం వంటి విలువలను నేర్పే పవిత్ర కాలమని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించడం గొప్ప ఆధ్యాత్మిక సాధనగా అభివర్ణించారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మోజన్ మూర్తుజా హుస్సేన్, విశ్రాంత అధికారి హుస్సేన్ బేగ్, హాజీ హుస్సేన్, సబ్దర్ హుస్సేన్, అలీ అబ్బాస్, మహమ్మద్ భాషా, మెకానిక్ అబేద్ హుస్సేన్, ఆదిల్ హుస్సేన్, అమీర్ హుస్సేన్, మహేది హుస్సేన్, సాదక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

